విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 25 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

# తెలంగాణ మరియు దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ ప్రజలకు మరియు యావత్ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి,తరిగొప్పుల అమరేందర్ హైకోర్టు న్యాయవాది మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి!

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే, దేశ ప్రగతిలో భాగస్వాములవ్వాలని, తెలంగాణను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ పండుగ మనకు దేశభక్తిని, ఐక్యతను గుర్తు చేస్తుందని తెలిపారు.

**ప్రజలందరికీ ముఖ్యమంత్రి ప్రత్యేక శుభాకాంక్షలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర ప్రజలకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా, ఈ వేడుకను అందరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశ భద్రత, అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.









విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 25 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




## సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

- మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతాం
- మరోమారు పాక్ ప్రధాని ప్రేలాపనలు

**ఇస్లామాబాద్,**
సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో అల్లాడిపోతున్న పాక్ నేతలు ఏం చేయాలో పాలుపోక నోటికి పని చెబుతున్నారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ పిచ్చి ప్రేలాపనలకు దిగుతున్నారు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్‌కు ఎన్నడూ మర్చిపోలేని గుణపాఠం చెబుతామంటూ హెచ్చరించారు. నీటిని అడ్డుకుంటామంటూ బెదిరింపులకు దిగుతున్న ఈ శత్రువుకు నేను ఒకటే చెబుతున్నా..

-మిగతా 3 లో

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు

కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు

- గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్
- తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా

**న్యూఢిల్లీ,**
సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా

-మిగతా 3 లో





# నా ప్రాణానికి ప్రమాదం..

- మహాత్మా గాంధీ హత్యను ప్రస్తావిస్తూ పుణే కోర్టులో రాహుల్ గాంధీ పిటిషన్..!

**న్యూఢిల్లీ,**
వీర్ సావర్కర్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం కేసు దాఖలైంది. ఈ క్రమంలో రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది పుణేలో ఎంపీ-ఎమ్మెల్యే కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. 'ఓట్ల చోరీ' అంశాన్ని బహిర్గతం చేసిన తర్వాత భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయని పిటిషన్‌లో న్యాయవాది మిలింద్ పవార్ పేర్కొన్నారు. బీజేపీ నేత

-మిగతా 3 లో

## తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్

- రాష్ట్రంలో ఐదు రోజుల పాటు ఈదురు గాలులు
- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న

**హైదరాబాద్,**
తెలంగాణ అంతటికీ రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ఉత్తర తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు



రోజుల పాటు- భారీ వర్షాలు కురుస్తాయని నాగరత్న తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం,

-మిగతా 3 లో

## తెలంగాణ సర్కార్ కు సుప్రీం ప్రశంసలు

- కంచగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్దరణ
- తెలంగాణ ప్రభుత్వం చర్యలకు సుప్రీం అభినందన




**న్యూఢిల్లీ,**
కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం సుప్రీంకోర్టులో మరోమారు విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ పునరుద్దరణ చర్యలు చేపడుతున్నామని కోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సమగ్ర ప్రణాళికను సమర్పించేందుకు ఆరు వారాలు గడువు కోరింది ప్రభుత్వం. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీ.ఆర్ గవాయి ధర్మాసనం. అభివృద్ధికి తాము అడ్డుకాదని సుప్రీం

-మిగతా 3 లో



## బిగ్‌బీ షోకి ఆపరేషన్ సిందూర్ మహిళా ఆఫీసర్లు..

### నెటిజన్ల విమర్శలు

**న్యూఢిల్లీ,**
వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ , కర్నల్ సోఫియా ఖురేషీ  వీళ్లు గుర్తున్నారా..? పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారతీయ సాయుధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని దేశం దృష్టిని ఆకర్షించారు. ఇప్పుడు ఈ మహిళా అధికారులు ఓ టీవీ షోలో కనిపించనున్నారు.బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ హోస్ట్‌గా


-మిగతా 3 లో

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

- అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి
- కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం

**హైదరాబాద్,**
తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందన్నారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం

-మిగతా 3 లో






## కాళేశ్వరం జలాశయాలు నింపండి


- వెంటనే మోటర్లు ఆన్ చేసి పంపింగ్ చేయాలి
- మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు లేఖ

**సిద్దిపేట,**
నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఉన్న జలాశయాలు నింపాలని అందులో విజ్ఞప్తి చేశారు. మధ్య మానేరు, అన్నపూర్ణ, రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ జలాశయాలను నింపాలని కోరారు. రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు

-మిగతా 3 లో

## టారిఫ్‌ల టెన్షన్ వేళ..

- వచ్చేనెల ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ..!



**న్యూఢిల్లీ,**
భారత్‌పై అగ్రరాజ్యం అమెరికా అధిక టారిఫ్‌ల వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెల యూఎస్ పర్యటనకు వెళ్లనున్నట్లు తెలిసింది. ఈ పర్యటన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల

-మిగతా 3 లో

## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

- ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా
- డిప్యూటీ సీఎం భట్టికి కేటీఆర్ సవాల్

**హైదరాబాద్,**
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ

-మిగతా 3 లో



# ఐసీఐసీఐ బ్యాంక్ యూటర్న్

**-కనీస నిల్వలపై నిర్ణయం వాపస్**




**న్యూఢిల్లీ,** -ప్రజా స్వేచ్ఛ

ప్రముఖ ప్రైవేటు రంగ బ్యాంక్ ఐసీఐసీఐ యూటర్న్ తీసుకుంది. రూ.50వేల కనీసం బ్యాలెన్స్ ఉండాలన్న నిబంధనపై వెనక్కి తగ్గింది. ఇటీవలి నిర్ణయంపై పెద్దఎత్తున విమర్శలు రావడంతో తన నిర్ణయం మార్చుకుంది. ఈ మేరకు కనీస సగటు- బ్యాలెన్స్ మొత్తాలను సవరించింది. మెట్రో,అర్బన్ ఖాతాదారులు రూ.15,000 నెలవారీ సగటు- బ్యాలెన్స్ కలిగి ఉండాలని పేర్కొంది. సెమీ అర్బన్ ప్రాంతాల్లో అయితే రూ.7,500 ఉండాలన్న నిబంధన విధించింది. గ్రామీణ ఖాతాదారులకు మాత్రం ఎప్పటిలానే రూ.2,500 సగటు మినిమమ్ బ్యాలెన్స్ ఉంచితే సరిపోతుందని పేర్కొంది. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ప్రభుత్వరంగ బ్యాంకులు పూర్తిగా ఎత్తివేయగా.. ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు ఇటీవల షాకిచ్చిన విషయం తెలిసిందే. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే వర్తిస్తుందని స్పష్టంచేసింది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీస నిల్వ పరిమితిని రూ.50 వేలకు పెంచేసింది. గతంలో ఈ మొత్తం రూ.10 వేలుగా ఉండేది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5 వేల నుంచి రూ.25 వేలకు పెంచింది. గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10 వేలకు సవరించింది. దీనిపై ఆర్‌బీఐ జోక్యం చేసుకోనప్పటికీ.. పౌరుల నుంచి మాత్రం పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో ఈ మొత్తాలను స్వల్పంగా సవరిస్తూ తాజా నిర్ణయం తీసుకుంది.

# రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

## 11 మంది భక్తులు మృతి




**జయపుర,** -ప్రజా స్వేచ్ఛ

రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు- చేసుకుంది. దౌసాలో జరిగిన ఈ దుర్ఘటనలో 11 మంది దుర్మరణం చెందారు. ఎనిమిది మంది తీవ్ర గాయాలపాలయ్యారు. మృతుల్లో ఏడుగురు చిన్నారులు, నలుగురు మహిళలు ఉన్నారు. బాధితులంతా ఉత్తర్‌ప్రదేశ్‌లోని అస్రౌలి వాసులు. ఖాటూ శ్యామ్, సలాసర్ బాలాజీ ఆలయాలను సందర్శించుకుని పికప్ వ్యాన్‌లో యూపీలోని స్వస్థలం ఎటావాకు తిరుగుపయనమయ్యారు. బుధవారం తెల్లవారు జామున దౌసా సమీపంలోని మనోహర్‌పూర్ హైవేపై ట్రక్కును వీరు ప్రయాణిస్తున్న వ్యాన్ ఢీకొట్టడంతో దుర్ఘటన జరిగినట్లు- స్థానిక పోలీసులు వెల్లడించారు. ప్రమాద సమయంలో వ్యాన్‌లో మొత్తం 20 మంది ఉన్నారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలిపారు. ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితుల గ్రామం అస్రౌలిలో ఎక్కడ చూసిన విషాద చాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన 11మంది ఒకే ప్రమాదం మరణించడాన్ని వారంతా జీర్ణించుకోలేకపోతున్నారు. బంధువల ఆర్తనాదాలతో గ్రామం దద్దరిల్లుతోంది. బాధిత కుటు-ంబాలను ఆదుకుంటామని యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పారు.

## ఐదేళ్ల తర్వాత భారత్-చైనా

# మధ్య డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసెస్..!



-ప్రజా స్వేచ్ఛ

దాదాపు ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్-చైనా దేశాల మధ్య డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసెస్ పునఃప్రారంభం కాబోతున్నాయి. భారత్-చైనా మధ్య నిలిచిపోయిన విమాన సర్వీసులను సెప్టెంబర్ నెలలో పునరుద్ధరించే అవకాశం ఉందని బ్లూమ్‌బర్గ్ నివేదిక వెల్లడించింది. ఎయిర్ ఇండియా, ఇండిగో తదితర విమానయాన సంస్థలు చైనాకు సర్వీసులను నడిపేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించినట్లు తెలిపింది.గల్వాన్ లోయలో 2020లో జరిగిన సైనిక ఘర్షణలతో భారత్-చైనా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఆ సమయంలోనే రెండు దేశాల మధ్య డైరెక్టుగా నడిపే విమాన సర్వీసులను రద్దుచేశారు. అదేవిధంగా చైనాకు సంబంధించిన పలు యాప్‌లను భారత్ నిషేధించింది. చైనా పెట్టుబడులపై కూడా కేంద్ర ప్రభుత్వం సుముఖత చూపలేదు. చైనా దిగుమతులపై భారత్ కఠిన ఆంక్షలు విధించింది. అయితే ఇటీవలి కాలంలో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించే దిశగా చర్యలు కొనసాగించడంతో సానుకూల సంకేతాలు కనిపిస్తున్నాయి. దాంతో విమాన సర్వీసుల పునరుద్ధరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడటంతో ఆర్థిక, వాణిజ్యపరంగా ఇండియా, చైనా దేశాలు అమెరికాను ఎదుర్కొనే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

# కుక్కల తరలింపు తీర్పు పరిశీలిస్తా

## అభ్యంతరాల నేపథ్యంలో సుప్రీం చీఫ్ జస్టిస్ వెల్లడి

**న్యూఢిల్లీ,** -ప్రజా స్వేచ్ఛ





కుక్కల తరలింపు అంశపై సుప్రీం చీఫ్ జస్టిస్ సానుకూలంగా స్పందించారు. దీనిని సమీక్షిస్తానని వెల్లడించారు. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తొలగించాలంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సుప్రీం తీర్పుపై జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. ఈ నేపథ్యంలో తీర్పు ఉత్తర్వులను తాను పరిశీలిస్తానని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ (ఉ౹౨)లో ఎక్కడా వీధి కుక్కలు ఉండటానికి వీల్లేదని స్పష్టంచేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని స్పష్టం చేసింది. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ అభ్యంతరం తెలిపారు. తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో 3 లక్షల వీధికుక్కలు ఉన్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిలో ఢిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. ఈ తీర్పు దశాబ్దాలుగా మనం అనుసరిస్తూ వచ్చిన మానవీయ, సైన్స్ ఆధారిత విధానాల నుంచి వెనకడుగు వేసినట్లుగా ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. వీధి కుక్కలన్నింటినీ గంపగుత్తగా తొలగించాలన్న నిర్ణయం క్రూరమైనదని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ, ప్రముఖ సినీనటులు జాన్ అబ్రహాం, జాన్వీ కపూర్, వరుణ్ ధావన్, సిద్దార్థ్ ఆనంద్, అడివి శేష్ తదితరులు వీధి కుక్కల సంరక్షణపై స్పందించారు. దీంతో చీఫ్ జస్టిస్ గవాయ్ పెద్ద మనసుతో ముందుకు వచ్చారు. తీర్పును

# పౌరసత్వం రాకుండానే సోనియాకు ఓటు

**ఓటర్ జాబితాలో పేరుపై కాంగ్రెస్ సమాధానమివ్వాలి**
**భాజపా నేత అమిత్ మాలవీయ**

న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ



భారత పౌరసత్వం లభించకముందే సోనియాకు ఓటర్ల జాబితాలో పేరు ఎలా వచ్చిందని బిజెపి ప్రశ్నించింది. దీనికి కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల్లో 'భారీ నేరపూరిత మోసానికి' పాల్పడ్డాయని కాంగ్రెస్ ఆరోపణలు గుప్పిస్తోంది. వాటిని కాషాయ పార్టీ తిప్పి కొట్టింది. ఎన్నికల్లో అవకతవకల గురించి భారీ ప్రసంగాలు, నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నో మోసాలకు పాల్పడిందని భాజపా నేత అమిత్ మాలవీయ అన్నారు. కాంగ్రెస్ నేత సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో ఆమె పేరు ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఈ విధంగా పౌరసత్వం లేని వారికి ఓటు- హక్కు ఎలా కల్పించారో చెప్పాలని ప్రశ్నించారు. భారత ఓటర్ల జాబితాతో సోనియా గాంధీ పేరు చేర్చి అనేక ఉల్లంఘనలకు పాల్పడ్డారని మాలవీయ అన్నారు. 'భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందు ఎన్నికల జాబితాలో సోనియా గాంధీ పేరు ఉంది.. అప్పటికి ఆమె ఇటాలియన్. ఆ సమయంలో ఓటర్ల జాబితాలో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీలతో పాటు- సోనియా గాంధీ పేరు కూడా చేర్చారు. ఈ విషయంపై 1982లో నిరసనలు వ్యక్తమవ్వడంతో ఆమె పేరును తొలగించారు. 1983 జనవరిలో తిరిగి చేర్చారు. ఆ ఏడాది ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం మంజూరయ్యింది. ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తించింది. పౌరసత్వం లేని సోనియా గాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చి ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడిందని అమిత్ మాలవీయ ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలు.. మంగళవారం 'మింతా దేవి' అనే మహిళా ఓటరు ఫొటోతో ఉన్న టీ- షర్టులు ధరించి పార్లమెంట్ వెలుపల నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ చేసిన పని వల్ల మీడియా వాళ్లు తమ ఇంటికి వచ్చి ప్రశ్నల మీద ప్రశ్నలు సంధిస్తున్నారని మింతా దేవి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి లేకుండా తమ ఫొటోలను ఎలా ముద్రిస్తారని మండిపడ్డారు. దీనిపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. సాధారణ గృహిణికి సంబంధించిన వివరాలు, ఫొటోలను అనుమతి లేకుండా కాంగ్రెస్ నేతలు బయటకు ఎలా విడుదల చేశారని నిలదీశారు.

# ధర్మస్థలలోని 13వ ప్రాంతంలో సిట్ తవ్వకాలు..

**-ఏమీ గుర్తించకుండానే ముగింపు**



**బెంగళూరు** -ప్రజా స్వేచ్ఛ

కర్ణాటకలోని ధర్మస్థల 13వ ప్రాంతంలో తవ్వకాలను సిట్ చేపట్టింది. అయితే రెండు రోజుల పాటు జరిపిన తవ్వకాలలో ఎలాంటి మానవ అవశేషాలు బయటపడలేదు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో తవ్వకాలను బుధవారం ముగించారు. ధర్మస్థలంలోని 13వ అనుమానిత శ్మశాన వాటికలో వందలాది మృతదేహాలను ఖననం చేసినట్లు కొందరు సాక్షులు ఆరోపించారు. దీంతో ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులు అక్కడ జీపీఆర్ స్కానింగ్ నిర్వహించారు. జాతీయ మానవ హక్కుల సంఘం బృందం, సాక్షులు, ఇతర అధికారుల పర్యవేక్షణలో మంగళవారం, బుధవారం అక్కడ తవ్వకాలు జరిపారు.కాగా, నేత్రావతి-అజికూరి రహదారి వెంబడి కింది ఆనకట్ట సమీపంలో సిట్ బృందాలు తవ్వకాలు చేపట్టాయి. 32 అడుగుల లోతు, 25 అడుగుల పొడవు, 12 అడుగుల వెడల్పు గల భారీ గొయ్యిని తవ్వారు. అయితే అస్థిపంజరాలు లేదా మానవ ఖననాలకు సంబంధించిన అవశేషాలు, ఆధారాలు ఏవీ లభించలేదని అధికారులు నిర్ధారించారు. దీంతో బుధవారం సాయంత్రానికి తవ్వకం పనులు ముగించారు. తవ్విన భారీ గుంతను తిరిగి మట్టితో పూడ్చివేశారు. మరోవైపు సాక్షులు ఆరోపించిన 16 ప్రదేశాలలో ఇప్పటి వరకు రెండు ప్రాంతాల్లో మాత్రమే మానవ అవశేషాలు లభించాయి. అయితే మిగిలిన ప్రాంతాల్లో కూడా అవశేషాల కోసం పరిశీలన కొనసాగుతుందని సిట్ అధికారులు వెల్లడించారు.

# దక్షిణకొరియా మాజీ అధ్యక్షుడి భార్య అరెస్టు



సియోల్ -ప్రజా స్వేచ్ఛ

దక్షిణకొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ సతీమణి, మాజీ ఫస్ట్ లేడీ కిమ్ కియోన్ హీని అరెస్టు చేశారు. స్టాక్ మార్కెట్‌లో అవకతవకలు, మోసాలకు పాల్పడినట్లు ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. మార్షియల్ చట్టం అమలు చేసిన కేసులో ఇప్పటికే మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను జైల్లో వేసిన విషయం తెలిసిందే. సియోల్‌లో సుమారు నాలుగు గంటల పాటు మాజీ ఫస్ట్ లేడీ కిమ్‌ను విచారించారు. తాను ఏ తప్పు చేయలేదని ఆమె పేర్కొన్నారు. కానీ కోర్టు మాత్రం అరెస్టు వారెంట్ జారీ చేసింది. సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో కోర్టు ఆ ఆదేశాలు ఇచ్చింది. గతంలో కూడా మాజీ దేశాధ్యక్షులను జైలుకీడ్చిన ఘటనలు దక్షిణకొరియాలో చోటుచేసుకున్నాయి. అయితే తొలి సారి మాజీ దేశాధ్యక్షుడితో పాటు ఫస్ట్ లేడీ కూడా జైలు పాలయ్యారు. యూన్ సుక్ యోల్‌ను జనవరిలో అరెస్టు చేశారు. మార్షియల్ చట్టాన్ని అమలు చేయడంతో దేశంలో అస్థిరత ఏర్పడింది. ఆ సమయంలో ఆయన్ను పదవి నుంచి తొలగించే ప్రయత్నాలు జరిగాయి. యోల్ భార్య కిమ్ .. సుమారు ఆరు లక్షల డాలర్లు అక్రమంగా ఆర్జించినట్లు కోర్టు పేర్కొన్నది. డుటెసీ మోటర్స్‌కు చెందిన స్టాక్స్‌ను ఆమె రిగ్గింగ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దక్షిణ కొరియాలోని బీఎండబ్ల్యూ డీలర్‌గా డుటెసీ మోటర్స్ కంపెనీ వ్యవహరించింది. వాస్తవానికి కిమ్ భర్త దేశాధ్యక్ష హోదాలోకి రాకముందే ఆమె ఈ వ్యాపారం నిర్వహించినట్లు తెలుస్తోంది. యునిఫికేషన్ చర్చ్‌తో జరిగిన వ్యాపార భేటీలో ఆమె రెండు అత్యంత ఖరీదైన బ్యాగ్‌లు, డైమండ్ నెక్లస్‌ను తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పార్లమెంటరీ ఉప ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో జోక్యం చేసుకున్నట్లు కిమ్‌పై ఆరోపణలు ఉన్నాయి.

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

(మొదటి తరువాయి)

నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది.

తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమిర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమిర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళిసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ

రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమిర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

## సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

(మొదటి తరువాయి)

మా నీటిలో మీరు ఒక్క చుక్కను కూడా తీసుకోలేరు. నీటిని అడ్డుకుంటున్నామంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. కానీ ఇలాంటి పని చేస్తే పాక్ మీకు ఎన్నటికీ మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతుందని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని ఈ కామెంట్స్ చేశారు. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం పాక్‌కు జీవనాడి అని పాక్ ప్రధాని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇటీవల పాక్ విదేశాంగ శాఖ.. ఒప్పందం అమలును కోరుతూ భారత్‌కు లేఖ రాసింది. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఎప్పటిలాగే అమలు చేయాలని భారత్‌ను కోరుతున్నాము. ఒప్పందానికి కట్టు-బడి బాధ్యతలు నిర్వర్తించాలని కోరుతున్నామని పాక్ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా కూడా పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో పాక్ ప్రధాని మళ్లీ రెచ్చిపోయారు. ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మరో నేత బిలావల్ భుట్టో కూడా భారత్‌పై యుద్ధోన్మాదంతో రెచ్చిపోతూ నోటికొచ్చినట్టు- మాట్లాడారు. భారత్‌ను ఉద్దేశిస్తూ మునీర్ అణుయుద్ధ హెచ్చరికలు చేశారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమవు తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇక భారత్‌కు వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు నిచ్చారు.

## నా ప్రాణానికి ప్రమాదం..

(మొదటి తరువాయి)

ఆర్ఎన్ బిట్టు రాహుల్ గాంధీ 'ఉగ్రవాది' అని సంబోధించారు. మరో బీజేపీ నేత తర్విండ్ మార్వా సైతం బహిరంగంగానే బెదిరింపులకు దిగిన విషయాన్ని ప్రస్తావించారు.రాహుల్ గాంధీ సరిగ్గా నడుచుకోవాలని.. లేకపోతే ఆయనకు అమ్మమ్మకు పట్టిన గతేపడుతుందని హెచ్చరించారు. ఈ కేసులో ఫిర్యాదుదారుడు సాత్యకి సావర్కర్, గాడ్సే కుటుంబాలతో ఉన్న సంబంధాన్ని సైతం ప్రస్తావించారు. ఫిర్యాదుదారుడి వంశపారంపర్యత, ప్రస్తుత రాజకీయ వాతావరణంతో ముడిపడి ఉన్న హింసాత్మక, రాజ్యాంగ వ్యతిరేక ధోరణులను దృష్టిలో ఉంచుకుని, వినాయక్ సావర్కర్ భావజాలాన్ని విశ్వసించే వ్యక్తుల వల్ల రాహుల్ గాంధీకి హాని జరుగవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ హత్యను ప్రస్తావరించారు. మహాత్మాగాంధీ హత్య కుట్ర ఫలితంగా జరిగిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ విచారణకు హాజరయ్యే సమయంలో భద్రత కల్పించాలని కోరారు. కేసు వివరాల్లోకి వెళితే.. 2023 మార్చిలో రాహుల్ గాంధీ లండన్‌లో చేసిన ప్రసంగం సావర్కర్‌ని అవమానించేలా ఉందంటూ సాత్యకి సావర్కర్ 2025 జనవరిలో పుణే కోర్టులో పరువు నష్టం కేసును వేశారు. సావర్కర్‌తో పాటు మరికొందరు కలిసి ఓ ముస్లిం వ్యక్తిని కొట్టడం ఆనందంగా భావించారని రాహుల్ తన ప్రసంగంలో పేర్కొన్నారంటూ సాత్యకి ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు సావర్కర్ గౌవవానికి భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపించారు. సావర్కర్ తన రచనల్లో అలాంటివేమీ పేర్కొనలేదన్నారు. ఐపీసీ సెక్షన్ 500 కింద రాహుల్‌ను దోషిగా నిర్ధారించాలని.. 377 సీఆర్పీసీ కింద పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా కేసును కోర్టు సెప్టెంబర్ 10న విచారించనున్నది.

## తెలంగాణ సర్కార్ కు సుప్రీం ప్రశంసలు

(మొదటి తరువాయి)

ధర్మాసనం స్పష్టం చేసింది. సుస్థిర అభివృద్ధి ముఖ్యమని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. అభివృద్ధి చేసేటప్పుడు పర్యావరణ పరిరక్షణను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సూచించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ చర్యలు మంచి ఫలితాలు ఇస్తే తప్పకుండా మెచ్చుకుంటామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ఉపసంహరించుకొని మరింతగా ప్రశంసిస్తామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

(మొదటి తరువాయి)

మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు-, రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. అయినా కానీ, కేంద్ర క్యాబినెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏపీలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అయితే అక్కడ ఇప్పటివరకు ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని, ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యల వల్ల అంతర్జాతీయ పెట్టు-బడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని, కేంద్ర వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వం తూర్పారబడుతుందన్నారు.

## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

(మొదటి తరువాయి)



డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కను కేటిఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు- క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్ సవాల్ విసిరారు.

## టారిఫ్‌ల టెన్షన్ వేళ..

(మొదటి తరువాయి)



మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్-మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. అంతేకాదు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సహా పలువురు విదేశీ నేతలతో ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరపనున్నట్లు తెలిసింది. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. హై లెవల్ డిబేట్ మాత్రం సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు జరగనున్నది. చర్చలో పాల్గొనే వక్తల జాబితాను తాజాగా యూఎన్ రిలీజ్ చేసింది. ఆ లిస్ట్‌లో భారత ప్రధాని మోదీ పేరు ఉంది. దీంతో ఆయన యూఎస్ పర్యటనకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడుతుంది. సెప్టెంబర్ 23వ తేదీన యూఎన్జీఏ పోడియం నుంచి డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగం ఉంటుందని ఆ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగిస్తారు.

## కాళేశ్వరం జలాశయాలు నింపండి



(మొదటి తరువాయి)

ఆన్ చేయాలన్నారు. జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వెంటనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని లేఖలో పేర్కొన్నారు. రిజర్వాయర్‌లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను వెంటనే నింపాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్-6 వద్ద మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని కోరారు. కేసీఆర్ హయాంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని గుర్తు చేశారు. ఉదయం నుంచి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేరని అగ్రికల్చర్ అధికారులపై సీరియస్ అయ్యారు. పదేళ్లలో లేని కొరత.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎరువుల కొరత మూమ్మాటికీ ఈ బీజేపీ , కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యమేనని విమర్శించారు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో ఎరువుల ఇబ్బంది లేదని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనమని ఆక్షేపించారు హరీష్‌రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్

(మొదటి తరువాయి)

భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురం భీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశాం. రేపు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ జీహెచ్ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు.

## బిగ్‌బీ షోకి ఆపరేషన్ సిందూర్ మహిళా ఆఫీసర్లు..

(మొదటి తరువాయి)

వ్యవహరిస్తున్న కౌన్ బనేగా కరోడ్‌పతి ప్రత్యేక ఎపిసోడ్‌కు మహిళా అధికారులను ఆహ్వానించారు. ఈ షోలో వ్యోమికా సింగ్, సోఫియా ఖురేషీతోపాటూ కమాండర్ ప్రేరణ డియోస్థలీ కూడా హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ప్రోమో తాజాగా విడుదలైంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో తమ అనుభవాలను బిగ్‌బీతో వారు పంచుకున్నారు. పూర్తి ఎపిసోడ్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న టెలికాస్ట్ కానుంది. అయితే, మహిళా ఆఫీసర్లు ఈ షోకు రావడంపై నెటిజన్లు విమర్శలు చేస్తున్నారు. పీఆర్ కోసం సాయుధ దళాలను ఉపయోగించుకుంటున్నారంటూ మండిపడుతున్నారు.పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి భారత సర్కారు మీడియాకు వెల్లడించింది. ఆ మీడియా సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రితో పాటు ఇద్దరు మహిళా ఆఫీసర్లు పాల్గొన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో పాటు కల్నల్ సోఫియా ఖురేషి ఆ ఆపరేషన్ గురించి వివరించారు. ఇద్దరు మహిళా ఆఫీసర్లతో మీడియా సమావేశాన్ని నిర్వహించి మహిళా శక్తిని ఇండియా చాటింది. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్.. భారతీయ వైమానిక దళంలో హెలికాప్టర్ పైలెట్. నేషనల్ క్యాడెట్ కార్ప్స్‌లో ఆమె చేశారు. ఇంజినీరింగ్ చదివారు. 2019, డిసెంబర్ 18వ తేదీన ఫ్లయింగ్ బ్రాంచ్‌లో పర్మనెంట్ కమిషన్‌లో చేరారు. ఇక ల్నల్ సోఫియా ఖురేషి.. ఇండియన్ ఆర్మీ కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌లో ఉన్నత అధికారి. భారతీయ సైన్యంలో ఓ ఆర్మీ కాంటింజెంట్‌కు నాయకత్వం వహిస్తున్న తొలి మహిళా ఆఫీసర్‌గా ఉన్నారు. కమాండర్ ప్రేరణ డియోస్థలీ.. గతేడాది భారత నావికాదళంలో యుద్ధనౌకకు కమాండ్ బాధ్యతలు స్వీకరించారు. ఆ బాధ్యతలు చేపట్టిన మొదటి మహిళా అధికారిణిగా నిలిచారు.

# రానున్న 72 గంటలు అప్రమత్తంగా ఉండాలి...










**-అధికారులు,సిబ్బందికి సెలవులు రద్దు...**
**- లాండ్ అండ్ ఆర్డర్ పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలి..**
**-విద్యుత్,వైద్యారోగ్య, విపత్తు నిర్వహణ సహా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి**
**- ప్రాణ నష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడాలి....**
**- ఐటీ,విద్యా శాఖల అధికారులు పరిస్థితికి తగినట్లు నిర్ణయం తీసుకోవాలి...**
**- భారీ వర్ష సూచన ఉన్న జిల్లాలకు ప్రత్యేకాధికారుల నియామకం**
**-భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు..**

హైదరాబాద్: -ప్రజా స్వేచ్ఛ

ఎంతటి భారీ వర్షాలు వచ్చినా ప్రాణ నష్టం వాటిల్లకుండా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.లోతట్టు కాజ్‌వేలు,ఉధ్రుతంగా ప్రవహించే నదులు,వాగులు, వంకలపై వంతెనలపై నుంచి రాకపోకలు లేకుండా చూడాలని సీఎం సూచించారు.పశువులు, గొర్రెలు,మేకల కాపర్లు తరచూ వాగుల్లో చిక్కుకొనిపోతున్నారని.. ఈ విషయంలో ముందస్తుగా వారిని అప్రమత్తం చేయాలని సీఎం సూచించారు.ఎక్కడైనా ప్రమాదవశాత్తూ చిక్కుకుంటే వారిని తక్షణమే బయటకు తీసుకువచ్చే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.అదే సమయంలో పశు నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. రానున్న 72 గంటల్లో తెలంగాణవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని శాఖల ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్లతో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అతి భారీ వర్షాలు కురుస్తాయనే హెచ్చరికలు ఉన్న జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు సీఎం సూచించారు.అన్ని శాఖల అధికారులు,సిబ్బంది సెలవులు రద్దు చేయాలని... అంతా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని సీఎం ఆదేశించారు.రెండు రోజుల్లో ఎంత వర్షపాతం వస్తుంది..ఎలా ఎదుర్కోవాలనే దానిపై మనకు మాన్యువల్స్ ఉన్నాయని... కానీ వాతావరణ మార్పులతో రెండు గంటల్లోనే రెండు నెలల వర్షపాతం కురుస్తోందని... క్లౌడ్ బస్టర్స్‌తో ఊహించనంత నష్టం వాటిల్లుతోందని సీఎం తెలిపారు.క్లౌడ్ బస్టర్ పరిస్థితులను ఎదుర్కొనే వ్యూహాలను సిద్ధం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.ఊహించనంత వర్షపాతంతో గతంలో ఖమ్మం, వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రాణ నష్టంతో పాటు భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని..అటువంటి ఘటనలు ఎట్టి పరిస్థితుల్లోనూ పునరావృతం కావడానికి వీల్లేదని సీఎం అన్నారు. ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి ఇన్‌ఫ్లో,ఔట్ ఫ్లోపై పూర్తి అవగాహనతో ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు.జల విద్యుత్ తయారీపైనా దృష్టి సారించాలని,అదే సమయంలో నీటి విడుదలపై పూర్తి సమాచారం లోతట్టు ప్రాంతాల ప్రజలకు తెలియజేయాలన్నారు. చెరువులు,కుంటలు కట్టల తెగే ప్రమాదం ఉన్నందున ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది 24X7 అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు,జనరేటర్లు, విద్యుత్ స్తంభాలు,ఇతర సామగ్రి సిద్ధంగా ఉంచాలన్నారు.సమస్య ఎక్కడ తలెత్తినా తక్షణమే పరిష్కరించాలన్నారు. వైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని... పీహెచ్‌సీలు,సీహెచ్‌సీల్లో అవసరమైన మందులు ఉంచాలని, గర్భిణులను తక్షణమే తరలించేలా అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. అన్ని పట్టణాల్లో లోతట్టు ప్రదేశాల నుంచి ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని... వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను సీఎం ఆదేశించారు....పిడుగుపాట్లతో పశువులు,మేకలు, గొర్రెలు చనిపోయినప్పుడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయించి బాధితులకు పరిహారం అందేలా చూడాలని పశుసంవర్ధక శాఖ అధికారులను సీఎం ఆదేశించారు.


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## హైదరాబాద్ నగరంలో....

హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లు సమన్వయంతో పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జీహెచ్ఎంసీ,హైడ్రా,పోలీస్, ఎంఏయూడీ.. ప్రతి విభాగం సమన్వయంతో ముందుకు సాగాలని సీఎం సూచించారు. ఐటీ, విద్యా శాఖ ఉన్నతాధికారులు పరిస్థితిపై సమీక్షించి వర్క్ ఫ్రం హోం.. సెలవుల విషయమై నిర్ణయం తీసుకోవాలని సీఎం సూచించారు.హైడ్రా,విపత్తు నిర్వహణ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, జీహెచ్ఎంసీ సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సీఎం సూచించారు.. హైడ్రా టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయాలని..ప్రజల నుంచి వచ్చే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఎం ఆదేశించారు.ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం ఆదేశించారు. లా అండ్ ఆర్డర్ పోలీసులు సైతం ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగస్వాములు కావాలని సీఎం సూచించారు.వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు ప్రచార,ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు అందజేయాలని.. అదే సమయంలో భయానక వాతావరణం సృష్టించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.సమీక్షలో మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్,సీఎస్ రామకృష్ణారావు,డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

## -నివేదిక ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు

**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**

2023 సంవత్సరంలో ములుగు, జయశంకర్ భూపాలపల్లి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వరదల కారణంగా డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ అమలు చేసి,కాళేశ్వరం రక్షణ కోసం చర్యలు చేపట్టాలని హైకోర్టులో పిల్ దాఖలు చేసిన చెరుకు సుధాకర్, ఇతర వ్యక్తులు ఈ పిల్ విచారిస్తూ,డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ సెక్షన్ 39 ప్రకారం ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు గతంలో కాళేశ్వరం రక్షణకు చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఆదేశాలను ఎంత వరకు అమలు చేశారో నివేదిక అందజేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ ఏకే సింగ్



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి




# పత్రిక సమావేశం ఏర్పాటు చేసిన కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**మెట్ పల్లి -ప్రజా స్వేచ్ఛ**

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మెట్ పల్లి లో కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీ మధు యాస్కి ఆద్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన 6 గ్యారంటీల పథకాలు నెరవేరుస్తుందని పేదలకు లబ్ధి చేకూర్చే పథకాలు చేపడుతుందని గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా దోపిడీ చేసిందని తెలంగాణను 100 సంవత్సరాల విధ్వంసం చేసిందని గతంలో నేను ఎంపీగా ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా జువ్వాడి రత్నాకర్ చేసిన అభివృద్ధి పనులే ఇప్పటి కనిపిస్తున్నాయని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలనే



ఉద్దేశంతో కుల గణన చేపట్టిందని దీనిని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిందని రాష్ట్రపతి వద్ద ఫైలు ఉందని దీనిని మన రాష్ట్ర ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని అప్పుడే కేంద్రంలో బిల్లు అమలు అవుతుందని అప్పుడు బడుగు బలహీన ప్రజలకు ఉద్యోగులలో లబ్ధి చేకూరుస్తుందని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ముస్లింలకు బీసీల్లో కలపవద్దని కొర్రి చేస్తుందని దీనిని ప్రజలు నమ్మవద్దని అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం ధనికులయ్యారని పేదలు బీదవారు అయ్యారని కోరుట్ల నియోజకవర్గంలో ఇన్ని సంవత్సరాలుగా కల్వకుంట్ల వారి ఆస్తులు గెలవకు ముందు ఎంత ఉండే ఇప్పుడు ఎంత ఉందో ప్రజలు గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ సర్కార్ కు సుప్రీం ప్రశంసలు

- కంచగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్దరణ
- తెలంగాణ ప్రభుత్వం చర్యలకు సుప్రీం అభినందన




**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం సుప్రీంకోర్టులో మరోమారు విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని కోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సమగ్ర ప్రణాళికను సమర్పించేందుకు ఆరు వారాలు గడువు కోరింది ప్రభుత్వం. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీ.ఆర్ గవాయి ధర్మాసనం. అభివృద్ధికి తాము అడ్డుకాదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. సుస్థిర అభివృద్ధి ముఖ్యమని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. అభివృద్ధి చేసేటప్పుడు పర్యావరణ పరిరక్షణను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సూచించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ చర్యలు మంచి ఫలితాలు ఇస్తే తప్పకుండా మెచ్చుకుంటామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ఉపసంహరించుకొని మరింతగా ప్రశంసిస్తామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# అకాల వర్షాల పట్ల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండండి

## -డివెంకట్ స్వామి గ్రామ కార్యదర్శి, వెలటూర్



ప్రజా స్వేచ్ఛ, ప్రతినిధి.వనపర్తి

రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపత్యంలో వెలటూర్ గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ కార్యదర్శి డి.వెంకట్ స్వామి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతువెలటూర్ సమస్త గ్రామ పంచాయితీ ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా,గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు మరింత ఉధృతి తో వచ్చే మూడు రోజుల పాటు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో గ్రామంలో మట్టి మిద్దెలు,గుడిసెల లో లేదా కూలె అవకాశం ఉండి ప్రమాదకరంగా ఉన్న ఇళ్లల్లో నివాసం ఉంటున్న వారు దయచేసి మాకు సమాచారం ఇచ్చినట్లయితే వారిని సురక్షిత ప్రదేశానికి అనగా గ్రామ పంచాయితీ కార్యాలయం,లేదా మరే ఇతర ప్రభుత్వ భవనాల్లో అయినా షెల్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందిఅలాగే కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు,కూలీలు పొలాల కు వెళ్ళే మార్గంలో ఎదురయ్యే వాగులు వంకలు,చెరువులు,కాలువలు మొదలగునవి నీటి ప్రవాహ ఉధృతి కారణంగా దాటవద్దు,అలాగే ఇళ్లల్లో విద్యుత్ పరికరాలు ఉపయోగించే సమయంలో గానీ లేదా విద్యుత్ వైర్లను ఉపయోగించే క్రమంలో రాత్రిపూట విష సర్పలా వల్ల,జాగ్రత్తగా ఉండాలని మనవిదయచేసి గ్రామ ప్రజలందరూ ఇట్టి విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని మనవి.ప్రమాద నష్టాన్ని భరించడం కన్నా దాన్ని నివారించడం ఉత్తమమైన మార్గం.

# వర్షాన్ని లెక్క చేయకుండా ప్రజల ఇబ్బందులు తీర్చిన మున్సిపల్ అధికారులు

## -రోడ్డుపై మట్టి, ఇసుక, కలుపు మొక్కల తొలగింపు



-ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి. వనపర్తి.

వనపర్తి పట్టణం పానగల్ రోడ్ పరిధిలో రైస్ మిల్ దగ్గర నుండి చౌడేశ్వరి గుడి వరకు మురికి కాలువల కోసం తీసిన మన్నులో వర్షాల కారణంగా పిచ్చి కలుపు మొక్కలు విపరీతంగా పెరిగాయి.అలాగే చెత్తాచెదారం పేరుకు పోవడంతో పాములు ఇళ్ల మధ్యలోకి వస్తున్నాయి. కాలువల తవ్వకాల్లో తీయబడిన మట్టి రోడ్డుపైకి జారిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రోడ్డుపై ఇసుక, మట్టి ఉండటంతో ప్రయాణికులకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యలను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వారు వెంటనే స్పందించి వర్షాన్ని లెక్కచేయకుండా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రోడ్డుపై జారిన మట్టి, ఇసుక, మన్నులను,మట్టిలో పెరిగిన పిచ్చి కలుపు మొక్కలను, చెత్తాచెదారంని తొలగించారు. ఈ చర్యలకు ఆరో వార్డ్ యువ నాయకుడు గౌనికాడి యాదయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అలాగే 30 సంవత్సరాల క్రితం నిర్మించబడిన ఇండ్లకు ఇప్పటికీ మురికి కాలువలు, రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో మాదక ద్రవ్యల నిరోధక ప్రతిజ్ఞ





-ప్రజా స్వేచ్ఛ మెదక్ జిల్లా ప్రతినిధి

నాషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా బుధవారం జిల్లా కేంద్రమైన మెదక్ పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. మాదకద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియశిలా భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, ఏఆర్ డియస్పి రంగా నాయక్, ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ ఎస్. సందీప్ రెడ్డి, ఆర్ఐ లు రామకృష్ణ, శైలందర్, ఎ ఒ మణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

www.prajaswecha.com
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

# శేరిలింగంపల్లి మసీద్ బండ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సాయి నందన్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

**ప్రజా స్వేచ్ఛ శేరి లింగంపల్లి**
ఈరోజు శేరిలింగంపల్లి మసీద్ బండ ప్రాంతంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకుడు సాయి నందన్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సాయి నందన్ కి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మారబోయిన రవి యాదవ్ శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు దీర్ఘాయుష్షు మరియు ఆరోగ్యం తో నిండు నూరేళ్లు చల్లగా బతకాలని ఆ భగవంతుడిని అమ్మవారిని కోరుకుంటున్నామని రవి యాదవ్ తెలియజేశారు. ఈ








శుభ సందర్భంగా సాయి నందన్ ముదిరాజ్ మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా జరిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. నా పుట్టినరోజు ఇంత ఘనంగా ప్రత్యేకంగా చేసిన మా అన్న మరబోయిన రవి యాదవ్ కి నా హృదయపూర్వక ధన్యవాదములు అన్న. ఈ కార్యక్రమంలో మల్లేష్ ముదిరాజ్, రవికుమార్, గడ్డం శ్రీనివాస్, కొండకల శ్రీనివాస్, నవీన్ గౌడ్, జమ్మయ్య, శ్రీకాంత్ యాదవ్, బయ్య మలేష్ గౌడ్, వడే శ్రీనివాస్, మున్నా, పవన్, మహేష్, స్వామి ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, కే.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నక్క వెంకటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు



**ప్రజా స్వేచ్ఛ గండేపల్లి ప్రతినిధి**
గండేపల్లి మండలం నీలాద్రి రావు పేటలో వైసిపి నాయకులు నక్క వెంకటేశ్వరరావు(అబ్బు)తల్లి ఇటీవలే అనారోగ్యంగా కారణంగా మృతి చెందింది ఆ కుటుంబాన్ని జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు పరామర్శించారు అనంతరం గ్రామ సర్పంచ్ ముల్లంపాక సురేష్, నీలాద్రిరావుపేట మాజీ సర్పంచ్ దారబల్ల రాంబాబు అకాల మరణానికి చింతిస్తూ సర్పంచ్ ఆయన కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు గ్రామ సర్పంచ్ మలంపాక సురేష్ బాబు, అప్పారావ్ కాపు,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నక్క సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నే దూరి భాస్కరరావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంధం చంటిబాబు,బిజెపి సీనియర్ నాయకులు దార బల్ల వీర్రాజు,వైసీపీ నాయకులు గడ్డం సురేంద్ర,జోడా చైతన్య,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపి రావుల,మాజీ మంత్రి నిరంజన్ రెడ్డీ,మాజీ ఎమ్మెల్యే ఆల



**ప్రజా స్వేచ్ఛ -వనపర్తి జిల్లా ప్రతినిది**
వివాహానికి హాజరైన మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డీ,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.
కె.వి.యం.ఆర్. ఫ్రైడ్ గార్డెన్ నర్సింగ్, ఉస్మాన్ సాగర్ రోడ్ హైదరాబాద్ లో జరిగిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ శ్రీమతి శైలజ దంపతుల కుమారుడు చి: సాయి పృధ్వి గౌడ్ వివాహం చి:ల:సౌ: మధురిమతో బుధవారం ఘనంగా జరిగింది,ఇట్టి వివాహానికి మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆల,హాజరై నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు, వారికి వివాహ శుభాకాంక్షలు తెలిపారు,వారితోపాటు వనపర్తి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ జి.వామన్ గౌడ్, వనపర్తి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ నాయుడు,కాగితాలగిరి, విజయ్ సాగర్ టిచర్ మధు గౌడ్,రవి నాయుడు, తదితరులు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

## భవిత కేంద్రం దివ్యాంగులు స్కూలుకు ప్రింటర్ బహుకరించిన ఇంజరపు దుర్గ బాబు మేరీ దంపతులు

–దివ్యాంగుల మధ్య పెళ్లిరోజు జరుపుకుని వారికి అన్నదానం నిర్వహించారు



**ప్రజా స్వేచ్ఛ**
**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రతినిధి**
జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామానికి చెందిన టిడిపి ఎస్సీ నాయకులు,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఇంజరపు దుర్గ బాబు మేరీ దంపతులు ప్రతి సంవత్సరం వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.గత సంవత్సరం తాళ్లూరు జి య్యాన్న ఆలయానికి 25 వేల రూపాయల ఇన్వెర్టర్ బహుకరించారు.



తర్వాత సౌండ్ సిస్టం బహుకరించారు. ఈ సంవత్సరం పెళ్లి రోజు సందర్భంగా జగ్గంపేట భవిత కేంద్రంలోని దివ్యాంగుల స్కూల్ కు 13000 రూపాయల ప్రింటర్ బహుకరించారు. అనంతరం దివ్యాంగుల కు భోజనాలు ఏర్పాటు చేసి వారితో పాటు భోజనాలు చేశారు.ఈ సందర్భంగా దుర్గ బాబు మాట్లాడుతూ ముందుగా మా ఇష్టదైవం తాళ్లూరు వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నామని ప్రతి పెళ్లి రోజుకు మా దంపతులం ఆర్భాటాలకు పోకుండా ఏదో సేవా కార్యక్రమం చేయాలని సంకల్పంతో ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భవిత స్కూల్ సిబ్బంది అప్పాల పెద్దకాపు, చినబాబు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వద్దు బ్రో జీవితం ముద్దు

**నిజాంపట్నం. ప్రజా స్వేచ్ఛ**
బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిజాంపట్నం ఎస్ఐ కందుల తిరుపతిరావు నిజాంపట్నం మండల కేంద్రంలో ఉన్న నిజాంపట్నం బీసీ ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ కాలేజ్ విద్యార్థులకు ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, రోడ్ సేఫ్టీ అలాగే మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థుల యొక్క పాత్ర డ్రగ్స్ వద్దు బ్రో, అను నూతన చట్టాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ధర్నా అంత నాటకమే

–అశ్విని రాధమ్మ జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు



**ప్రజా స్వేచ్ఛ3. వనపర్తి జిల్లా ప్రతినిధి**
ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారి దిష్టిబొమ్మను దహనం చేయడం,కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ప్రధానమంత్రి కి జరిగిన అన్యాయం గురించి,బిజెపి నిరసన వ్యక్తం చేస్తూ మరియు నిన్నటి రోజున ఈ పోలీస్ సిబ్బంది ఎటు వెళ్లిందో కానీ, ఈరోజు మాత్రం నిరసన వ్యక్తం చేద్దామని బిజెపి నాయకులు ప్రెసిడెంట్లు మోచేవాళ్ళు అందరూ కలిసి నిరసన కార్యక్రమంలో మేము పాల్గొని చేస్తుంటే మధ్యలో పోలీసులు వచ్చి అడ్డుకోవడం ఇది ఎంతవరకు సమంజసం. ఒక్కసారి మన పోలీసు అన్నలు తెలియాలి ప్రతి ఒక్కరూ చేస్తున్న పనిని వారు గమనిస్తూ,వారిని ప్రతి ఒక్కరిని కూడా అడ్డుకుంటే, మేము కూడా వారి పైన ఎలాంటి బాధ లేకుండా ఉండే వాళ్ళం.ఈరోజు వారు ఇష్టం ఉన్నట్లు డీసీఎం లో లేడీ పోలీసులు,అందరి కలిసి అడ్డుకోవడం జరిగింది.కాబట్టి ఇది ఎంతవరకు న్యాయం ఒకసారి ఆలోచించండి. ప్రపంచ దేశాలే మన నరేంద్ర మోడీ ని మెచ్చుకుంటుంటే ఇక్కడ మనమేమో ఈ విధంగా పాడిన మోస్తూ వారి పైన గురువులు మురమురాలు చల్లుతూ మహిళలు ఎక్కడైనా పాడే మోసారా ఒకసారి ఆలోచించండి.దీన్ని గమనిస్తూ ప్రపంచమంతా మనం చూస్తుంటే మనమేమో మన భారతదేశం మనము కనులు కొట్టుకుంటున్నాం కాబట్టి ఇదొకసారి ఆలోచించాలని అందరికీ నాయొక్క విన్నపం అని జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.

## పెన్షన్లు పెంచుతారా గద్దె దిగుతారా

– మందకృష్ణ మాదిగ





**ఘట్కేసర్ ప్రజా స్వేచ్ఛ**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని బ్రిక్ బాండ్ భవనం ఆవరణలో వికలాంగుల హక్కుల సమితి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన సభలో మందకృష్ణ మాదిగ విచ్చేసి,దివ్యాంగులు పోరాట సమితి ప్రకారం దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మేనిఫెస్టో లోపెట్టిన విధంగా 4000 నుంచి 6000, అన్ని రకాల పెన్షన్దారులకు 2000 నుంచి 4000 ఇవ్వాలని దివ్యాంగులకు పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచుతారా గద్దె ను దిగుతారా అని అంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 3న ఎల్బీ స్టేడియం లో జరగబోయే బహిరంగ సభకు ప్రతి ఒక్క దివ్యాంగుడు మరియు పెన్షన్ దారులందరూ సభకు తరలిరావాలని ప్రభుత్వంతో తాడోపేడో తెలుసుకుందామని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు, అన్ని సంఘాల దివ్యాంగులు, అన్ని రకాల పెన్షన్ దారులు విచ్చేశారు.

## దశదిశ కార్యాలయంలో పాల్గొన్న ఎస్ కే చాంద్



**ప్రజా స్వేచ్ఛ రామన్నపేట ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో డాక్టర్ నకరికంటి అశోక్ తండ్రి ఎర్రోళ్ల మల్లయ్య,దశదిన కార్యక్రమం లో పాల్గొని నకిరేకంటి అశోక్ తండ్రి చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో టియుఎఫ్ మండల అధ్యక్షులు రావిటి మల్లికార్జున్ కాసర్ల లింగం జంపాల నరసింహ కాటిరేవు బాల నరసింహ ఎర్రోళ్ల నరసింహ ఎర్రోళ్ల యాదయ్య ఎర్రోళ్ల స్వామి ఎర్రోళ్ల తారకం కాసర్ల రామచంద్రం కాసర్ల నరసింహ ప్రకాష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు రెయిన్ కోట్ల పంపిణీ



**ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి**
శేరిలింగంపల్లి మండల పరిధిలోని మాదాపూర్ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు కేర్ గుడ్ ఫౌండేషన్ సంస్థ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్ట్యా 250 రైన్ కోట్స్, నో ఫౌండర్ శ్రీనివాస్, కొల్లిపార,అన్విత, కొల్లి పార నేత్ర,, కొల్లిపార పాత్రి అగర్వాల్ లు విద్యార్థులకు పంపిణీ చేశారు.. అదేవిధంగా రాబిన్ హుడ్ ఆర్మీ పిల్లలకు టై, బెల్టులు మరియు పండ్లు పంపిణీ చేశారు. దాతలు పిల్లల తల్లిదండ్రుల కన్నా మెరుగ్గా ఆలోచించి ఉన్నతంగా ఎదగాలని ఆరోగ్యపరంగా, క్రమశిక్షణతో మంచి ఫలితాలు సాధించాలని తలంపు చేయడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధారాణి, లీలాదేవి, జి బాలమని, లక్ష్మీదేవి, రాజగోపాల్ రెడ్డి, ప్రసాద్, ప్రేమ్ కుమార్, సారిక, నవ్య మరియు ఏఏపిసి చైర్ పర్సన్ శ్రీమతి శాంతి అర్జున్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం డివిజన్ ల మహిళ అధ్యక్షుల నియామకం

**ప్రజా స్వేచ్ఛ**
**శేరిలింగంపల్లి ప్రతినిధి (అశోక్ )**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ పలు డివిజన్ల కు మహిళా కాంగ్రెస్ అధ్యక్షులను నియమించారు. తెలంగాణ అధ్యక్షురాలు సునీత



రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు జ్యోతి భీంభరత్ చేతుల మీదుగా గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షురాలుగా శ్యామల, భారతీ నగర్ డివిజన్ అధ్యక్షురాలుగా జ్యోతి, చందానగర్ డివిజన్ అధ్యక్షురాలుగా వరలక్ష్మీ, లకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రిక ప్రసాద్, మండల అధ్యక్షురాలు కే. సునీత రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి లు నూతన అధ్యక్షులు గా ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు.

# బిజినెస్

## ఈ బైక్‌కు మార్కెట్లో భారీ డిమాండ్..

**780 కి.మీ రేంజ్.. నెలకు రూ.5 వేలతోనే కొనొచ్చు!**



హెూండా ప్రసిద్ధ యునికార్న్ బైక్‌కు భారత మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ఇది TVS Apache RTR 160, బజాజ్ పల్సర్ 150 వంటి బైక్‌లతో పోటీపడుతుంది. మీరు ఈ బైక్‌ను కొనాలని ప్లాన్ చేస్తుంటే పూర్తి చెల్లింపు చేసి కొనవలసిన అవసరం లేదు. మీరు EMI లో కూడా హెూండా యునికార్న్‌ను కొనుగోలు చేయవచ్చు. ఢిల్లీలో హెూండా యునికార్న్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 1,20,751. మీరు ఢిల్లీలో కొనుగోలు చేస్తే ఈ బైక్ ఆన్-రోడ్ ధర దాదాపు రూ. 1.44 లక్షలు అవుతుంది. మీరు బైక్‌ను లోన్ మీద కొనుగోలు చేస్తే, మీరు రూ. 10,000 డౌన్ పేమెంట్ చెల్లించాలి. దీని తర్వాత మీరు రూ. 1.34 లక్షలు ఫైనాన్స్ చేయాల్సి ఉంటుంది. మీరు 9 శాతం వడ్డీ రేటుతో 3 సంవత్సరాల పాటు లోన్ తీసుకుంటే EMI దాదాపు రూ. 5,000 ఉంటుంది.

## మహిళలకు 'బంగారం' లాంటి వార్త.. భారీగా దిగొచ్చిన ధరలు.. తులం ఎంతంటే.?

ఇంట్లో శుభకార్యం ఏదొచ్చినా.. పండుగ ఏదైనా.. మహిళలకు బంగారం కొనాల్సిందే. ఈ మధ్యకాలంలో బంగారం ధరలు పైపైకి ఎగబాకుతున్నాయ్ తప్పితే.. కిందకు దిగిరావట్లేదు. ఇప్పటికే 24 క్యారెట్ల గోల్డ్ రేటు లక్ష దాటగా.. ఇప్పుడిప్పుడే బంగారం నేలచూపులు చూస్తోంది. గడిచిన ఐదు రోజుల నుంచి బంగారం ధరలు భారీగా దిగి వస్తున్నాయి. 24 క్యారెట్ల గోల్డ్ రేటు సుమారు రూ. 1920 మేరకు తగ్గగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1760 మేరకు తగ్గింది. అటు స్థిరంగా కొనసాగుతోన్న వెండి ధరలు కూడా రెండు రోజుల నుంచి తగ్గుముఖం పట్టాయి. సుమారు రూ. 2100 మేరకు వెండి ధర దిగొచ్చింది. మరి దేశంలోని పలు నగరాల్లో గోల్డ్, సిల్వర్ రేట్స్ ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా..

**బంగారం ధరలు ఇలా..**

దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,540గా ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 93.090గా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,390 కాగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 92,940గా కొనసాగుతోంది. ఇక హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 1,01,390గా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 92,940గా ఉంది.



**వెండి ధరలు ఇలా..**

దేశంలో వెండి ధరలు ప్రస్తుతం రూ. 2100 మేరకు తగ్గాయి. ప్రధాన నగరాల్లో ఇలా ఉన్నాయి. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, ముంబై, పూణేలో కేజీ వెండి ధర రూ. 1,14,900గా ఉంది. అలాగే హైదరాబాద్, కేరళ, చెన్నై, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ. 1,24,900గా కొనసాగుతోంది.

## బీమాను అందరికీ చేర్చడమే లక్ష్యం

**ఈ ఏడాది రెండంకెల వృద్ధి లక్ష్యం**

**ఎల్ఐసీ ఎండీ, సీఈఓ ఆర్ దొరైస్వామి వెల్లడి**

**న్యూఢిల్లీ :**
దేశంలో ప్రతీ ఒక్కరికీ జీవిత బీమాను చేర్చాలని నిర్దేశించుకున్నామని ప్రభుత్వ రంగంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) ఎండీ, సీఈఓ ఆర్ దొరైస్వామి తెలిపారు. 2047 నాటికి అందరికీ బీమా లక్ష్యంగా పెట్టుకున్నామని మంగళవారం ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దొరైస్వామి తెలిపారు. సెప్టెంబర్‌తో ముగియనున్న రెండో త్రైమాసికంలో పాలసీల విక్రయాల్లో మరింత వృద్ధి నమోదు కానుందన్నారు. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రీమియంలో



రెండంకెల వృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడం, నాన్-పార్టిసిపేటింగ్ ఉత్పత్తులపై దృష్టి సారించడం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించనున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2025 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసి పాలసీ అమ్మకాల ప్రీమియం 9.45 శాతం వద్ధితో రూ.54,238 కోట్లకు చేరింది. ఇది 2024-25లో రూ.49,543 కోట్లుగా ఉంది. 2026 జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికంలో కొత్త బిజినెస్ ప్రీమియం (ఎన్‌సీపీ)19.78 శాతం పెరిగి రూ.11,337 కోట్లకు చేరింది. 2026 మార్చి నాటికి ఐదారు కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టాలని ఎల్ఐసీ లక్ష్యంగా పెట్టుకుంది. అదే విధంగా కృత్రిమ మేధా (ఏఐ)ను పాలసీ సేవలు, క్లెయిమ్ ప్రాసెసింగ్‌లో ఉపయోగించుకోవాలని ఎల్ఐసి యోచిస్తోంది. గడిచిన జూన్ త్రైమాసికంలో ఎల్ఐసీ నికర లాభాలు 9.61 శాతం పెరిగి రూ.10,461 కోట్లుగా చోటు చేసుకుంది. మొత్తం ప్రీమియం ఆదాయం 15.27 శాతం వృద్ధితో రూ.1.14 లక్షల కోట్లకు చేరింది

## 34 ఏళ్ల తర్వాత.. పాకిస్థాన్‌పై వన్డే సిరీస్ నెగ్గిన వెస్టిండీస్

**ట్రినిడాడ్:**
పాకిస్థాన్‌తో జరిగిన వన్డే సిరీస్ ను వెస్టిండీస్ సొంతం చేసుకున్నది. మూడో వన్డేలో 202 రన్స్ భారీ తేడాతో విజయం నమోదు చేసింది. విండీస్ ఫాస్ట్ బౌలర్ జేడన్ సీల్స్ ఆరు వికెట్లు తీసుకోగా, కెప్టెన్ శాయ్ హెూప్ అజేయ సెంచరీతో ఆకట్టుకున్నాడు. దీంతో వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో విండీస్ కైవసం చేసుకున్నది. 1991 తర్వాత అంటే.. 34 ఏళ్ల తర్వాత పాక్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను విండీస్ గెలుచుకున్నది.మూడో వన్డేలో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 294 రన్స్ చేసింది. విండీస్ జట్టులో కెప్టెన్ హెూప్ 120 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, అయిదు సిక్సర్లు ఉన్నాయి. విండీస్ బ్యాటర్లలో రోస్టన్ ఛేజ్ 36, జస్టిన్ గ్రీవ్స్ 43 రన్స్ చేశారు. పాక్ బౌలర్లలో నసీమ్ షా, అబ్రార్ అహ్మద్ రెండేసి వికెట్లు తీసుకున్నారు. 295 టార్గెట్‌తో బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు విండీస్ ఫాస్ట్ బౌలర్ జేడన్ సీల్స్




షాకిచ్చాడు. నిప్పులు చెరిగే వేగంతో అతను బంతులు విసిరాడు. దీంతో పాక్ బ్యాటర్లు తడబడ్డారు. కేవలం 92 పరుగులకే ఆ జట్టు ఆలౌటైంది. విండీస్ 42 ఓవర్లలో 184 రన్స్ చేసి ఆరు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే ఆ సమయంలో హెూప్, గ్రీవ్స్ భారీ షాట్లతో అలరించారు. ఆ ఇద్దరూ చివరి 8 ఓవర్లలో 110 రన్స్ చేశారు.వన్డేల్లో హెూప్ 18వ సెంచరీ నమోదు చేవాడు. అత్యధిక వన్డే సెంచరీలు చేసిన మూడవ విండీస్ బ్యాటర్‌గా నిలిచాడతను. అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్లలో క్రిస్ గేల్ 25, బ్రియాన్ లారా 19 ఉన్నారు.

# స్పోర్ట్స్

## 2030 కామన్వెల్త్ గేమ్స్ నిర్వహించేందుకు భారత్ బిడ్..!

**గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఐవోసీ..!**



2030 కామన్వెల్త్ క్రీడలను నిర్వహించడానికి భారత ఒలింపిక్ సంఘం అధికారికంగా ఆమోదం తెలిపింది. 2030 కామన్వెల్త్ క్రీడలకు అహ్మదాబాద్ వేదికగా నిర్వహించేందుకు బిడ్‌ను సిద్ధం చేస్తుండగా.. బుధవారం జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. వాస్తవానికి పోటీ నుంచి కెనడా తప్పుకోవడంతో భారత్‌కు అవకాశాలు పెరిగాయి. ఇప్పటికే ఆసక్తిని వ్యక్తం చేసిన భారత్.. బిడ్ పత్రాలను ఈ నెల 31లోగా అందజేయాల్సి ఉంది. మెగా ఈవెంట్‌కు అయ్యే ఖర్చులన్నింటినీ భారత ప్రభుత్వమే భరిస్తుందని ఐవోసీ స్పష్టం చేసింది. సమావేశం అనంతరం ఐవోసీ సంయుక్త కార్యదర్శి కల్యాణ్ చౌబే మాట్లాడుతూ కామన్వెల్త్ క్రీడలకు సంబంధించి జనరల్ హౌస్ ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని చెప్పారు. సన్నాహకాలను వేగవంతం చేయనున్నట్లు పేర్కొన్నారు.ఇటీవల కామన్వెల్త్ స్పోర్ట్ గేమ్స్ డైరెక్టర్ డారెన్ హాల్ నేతృత్వంలోని బృందం అహ్మదాబాద్‌లోని క్రీడా వేదికలను పరిశీలించడంతో పాటు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ అధికారులతోనూ సమావేశమైన విషయం తెలిసిందే. మరోసారి ప్రతినిధి బృందం సైతం ఈ నెలలో పర్యటించనున్నది. ఈ నెల చివరలో కామన్వెల్త్ క్రీడల ప్రతినిధి బృందం అహ్మదాబాద్‌కు చేరుకుంటుందని భావిస్తున్నారు. నవంబర్ చివరి వారంలో గ్లాస్గోలో జరిగే కామన్వెల్త్ క్రీడల జనరల్ అసెంబ్లీ ఆతిథ్య దేశాన్ని నిర్ణయిస్తుంది. వచ్చే ఏడాది గ్లాస్గో వేదికగా జరుగనున్న క్రీడల తరహాలో కాకుండా.. 2030 పూర్తిస్థాయిలో క్రీడలను నిర్వహించనున్నట్లు ఐవోసీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు రోహిత్ రాజ్‌పాల్ పేర్కొన్నారు. షూటింగ్, ఆర్చరీ, రెజ్లింగ్ తదితర క్రీడలతోప ఆటు కబడ్డీ, ఖోఖో పోటీలను సైతం ఈ క్రీడల్లో చేర్చాలని యోచిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. భారత్ గతంలోనూ కామన్వెల్త్ గేమ్స్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. 2010లో ఢిల్లీ వేదికగా విజయవంతంగా నిర్వహించింది.

## చిక్కుల్లో సురేశ్ రైనా..
## బెట్టింగ్ యాప్ కేసులో విచారణకు రావాలని ఈడీ నోటీసులు..!

టీమిండియా మాజీ ప్లేయర్ సురేష్ రైనా చిక్కుల్లోపడ్డాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు సంబంధించి బుధవారం విచారణకు హాజరు కావాలంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. అక్రమ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణకు రావాలని నోటీసుల్లో అధికారులు ఆదేశించినట్లుగా పీటీఐ కథనం పేర్కొంది. మనీలాండరింగ్ నిరోధక చట్టంకింద కేంద్ర దర్యాప్తు సంస్థ అతని వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నది. 1xBet అనే యాప్‌కు సంబంధించిన అక్రమ బెట్టింగ్ కేసులో విచారణ కోసం ఆగస్టు 13న ఏజెన్సీ ముందు హాజరు కావాలని రైనాను కోరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. యాప్‌కు సంబంధించిన ప్రకటనల్లో సురేశ్ రైనా కనిపించాడు.అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన కేసులను ఈడీ దర్యాప్తు చేస్తున్న




విషయం తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ చాలా మంది వ్యక్తులతో పాటు పెట్టుబడిదారులను రూ.కోట్లల్లో మోసం చేయడంతో పాటు భారీ మొత్తంలో పన్ను ఎగవేసినట్లు ఆరోపణలున్నాయి. సురేశ్ రైనా టీమిండియా మాజీ ప్లేయర్. ఇప్పటి వరకు టీమిండియా తరఫున 322 అంతర్జాతీయ మ్యాచులు ఆడి దాదాపు 8వేల పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో సెంచరీ చేసిన తొలి భారతీయ క్రికెటర్ రైనా. ఐపీఎల్‌లోనూ సీఎస్‌కే తరఫున ఆడాడు. ఐపీఎల్ రైనా కెరీర్ అద్భుతంగా ఉంది. 205 మ్యాచ్‌ల్లో 5,528 పరుగులు చేశాడు. నాలుగు సార్లు సీఎస్‌కేను చాంపియన్‌గా నిలబెట్టడంలో కీలకపాత్ర పోషించాడు.




## ధనుష్ మంచి మిత్రుడు మాత్రమే

తమిళ హీరో ధనుషతో హీరోయిన్ మృణాల్ ఠాకూర్ రిలేషన్‌షిపలో ఉన్నారంటూ వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ విషయంపై స్పందించారు మృణాల్. ధనుష్ తనకు కేవలం మంచి మిత్రుడు మాత్రమే అని స్పష్టం చేశారు. అలాగే, 'సన్నాఫ్ సర్దార్ 2' స్క్రీనింగ్‌కు ధనుష్, అజయ్ దేవగణ్ కోరిక మేరకు వచ్చారని తెలిపారు. కాగా, ధనుష్, మృణాల్ ఇటీవల పలు సందర్భాల్లో కలసి కనిపించడంతో ఈ ఊహాగానాలు ఊపందుకున్నాయి.



# పవన్ కల్యాణ్ బర్త్‌డే స్పెషల్..

### మరోసారి థియేటర్లలో 'జల్సా'

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా (సెప్టెంబర్ 2) ఆయన అభిమానుల కోసం 'జల్సా' సినిమాను మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. గతంలో 2022లో కూడా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'జల్సా' సినిమాను 4K వెర్షన్‌లో రీ-రిలీజ్ చేశారు. అయితే అప్పుడే ఈ చిత్రం రూ.3 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి రీ-రిలీజ్ సినిమాల్లో కొత్త రికార్డులను సృష్టించింది. అయితే ఈ సినిమాను మళ్లీ చూడటానికి అభిమానులు ఆసక్తి చూపుతుండడంతో సెప్టెంబర్ 02న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్.



## నా లక్ష్యం స్టార్ అవడం కాదు..

### మిరాయి హీరో తేజ సజ్జా ఇంట్రెస్టింగ్ కామెంట్స్

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించుకున్నాడు యంగ్ యాక్టర్ తేజ సజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసేందుకు మిరాయి సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడని తెలిసిందే.పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో ఢిల్లీ బ్యూటీ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీని 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే ప్రమోషన్స్ షురూ అయ్యాయి. ప్రమోషన్స్‌లో భాగంగా ఈవెంట్స్, ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నాడు తేజ సజ్జా. అయితే ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయం చెప్పి అందరినీ షాక్‌కు గురిచేశాడు. తేజ సజ్జా తన లక్ష్యం స్టార్ అవడం కాదన్నాడు. మెగాస్టార్లు దశాబ్దాలుగా తయారవుతారని తేజ సజ్జా అభిప్రాయపడ్డాడు. హనుమాన్ తర్వాత నా లక్ష్యాలు మారిపోయాయి. నేను ఓ స్టార్ అవాలనుకోవడం లేదు. నాకు ప్రత్యేకించి యువ ప్రేక్షకులపై ప్రభావం చూపించే సినిమాలు తీయాలనుంది. ఇంకో 15-20 సంవత్సరాల తర్వాత కూడా జనాలు నన్ను జాంబిరెడ్డి యాక్టర్‌గానే గుర్తుంచుకుంటారని చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మిరాయి చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని వస్తున్న వార్తలపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

## చిక్కుల్లో ప్రభాస్ 'ది రాజా సాబ్' చిత్రం ..

### రూ.218 కోట్ల వివాదంతో విడుదలకు బ్రేక్ పడే ప్రమాదం!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా హరర్ కామెడీ చిత్రం 'ది రాజా సాబ్' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. డిసెంబర్ 5, 2025న ఈ చిత్రం విడుదల కానుందని అఫీషియల్‌గా ప్రకటించారు. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా కోసం ఫ్యాన్స్ కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తుండగా, ఇప్పుడు ఊహించని మలుపు తిరిగింది. నిర్మాతల మధ్య జరిగిన నిధుల వివాదంతో సినిమా విడుదలపై అనిశ్చితి నెలకొంది. రాజాసాబ్ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి నిర్మిస్తున్న ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ, ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. 2023లో ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఈ ప్రాజెక్టులో భాగస్వామిగా ఉండేందుకు అగ్రిమెంట్ చేసుకుంది. రూ.218 కోట్ల పెట్టుబడి పెట్టిన ఈ సంస్థ, లాభాల్లో వాటా, క్రెడిట్ లైన్ పైన అంగీకారం పొందింది.అయితే ఐవీవై ఎంటర్‌టైన్‌మెంట్ ఆరోపించిన ప్రకారం.. సినిమాను ఆలస్యం చేస్తూ వస్తున్నారని,ప్రొడక్షన్ అప్‌డేట్స్ చెప్పడం లేదని, నిధుల వినియోగం పై పూర్తి వివరాలు అందించలేదని పేర్కొంది.అంతేకాకుండా, అనేకసార్లు రిలీజ్ వాయిదా వేయడం వంటివి చేస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో, ఐవీవై ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ 218 కోట్ల పెట్టుబడిపై 18 శాతం వడ్డీతో సహా తమకు రికవరీ ఇవ్వాలంటూ, సినిమా విడుదలను ఆపేయాలంటూ కోర్టులో పిటిషన్ వేసింది. అయితే ఐవీఎ ఎంటర్‌టైన్‌మెంట్ జారీ చేసిన నోటీసుల ప్రకారం.. టీజీ విశ్వ ప్రసాద్ (పీపుల్ మీడియా ఫ్యాక్టరీ), వివేక్ కుచిబోట్ల, డెక్కన్ డ్రీమ్స్ యానిమేషన్స్, ప్రసాద్ ఎక్స్‌ట్రీమ్ డిజిటల్, క్యూబ్ సినిమా టెక్నాలజీస్, యూఎఫ్‌వో మూవీస్ వారు ఏ పనైనా తమ అనుమతి లేకుండా చేయకూడదని సూచించింది. దీనిపై స్పందించిన పీపుల్స్ మీడియా సంస్థ రాజా సాబ్ చిత్రం నాన్ థియేట్రికల్ డీల్ ఇంకా క్లోజ్ కాలేదు. ఆ కారణం వల్లనే సినిమా వాయిదా పడింది. అయితే కావాలని తమ పరువుకు భంగం కలిగిస్తున్నారంటూ ఐవీవైపై కోర్టుని ఆశ్రయించింది. మొత్తానికి ఈ వివాదంతో రాజాసాబ్ చిత్రం ఇప్పట్లో వచ్చేలా కనిపించడం లేదు. మారుతి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తుండగా,కథానాయికలుగా మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ నటిస్తున్నారు.సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనుండగా,సంగీతాన్ని తమన్ అందిస్తున్నాడు.ఇప్పటికే విడుదలైన టీజర్‌కి మంచి స్పందన వచ్చింది. ఓటీటీ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకుంది.

## కూలీ' చిత్రానికి పిల్లలకి అనుమతి లేదు.. ఆధార్ కార్డు తప్పనిసరి



పర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కూలీ. ఈ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో నాగార్జున, అమిర్ ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్, శృతిహాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ కాగా హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో ఈ సినిమా ఎలా ఉంటుందా అని అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.అయితే ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఏ సర్టిఫికెట్ జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో తెలుగులో ఉన్న పలు థియేటర్ల యాజమాన్యం థియేటర్‌కి వచ్చే ప్రేక్షకులకి పలు సూచనలు జారీ చేసింది. ఈ సినిమాకు 18 ఏండ్ల లోపు వయసు ఉన్న వారికి అనుమతిలేదని ప్రకటించింది. అలాగే వయస్సును నిరుపించే ఏదైన గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు) తప్పనిసరి అని తెలిపింది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492